# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 9 జూలై 2024 | పేజీలు 8




మల్లంపేట్ కేవిఆర్ పార్కు స్థలంలో హెచ్ఎండిప అనుమతుల నిర్మాణం..

# పరధ్యానం వీడి..! ప్రభుత్వ ఆస్తులు కాపాడండి..!

## పలుమార్లు ఫిర్యాదు చేస్తేనే ప్రజావాణి అర్జీలు పరిష్కరిస్తారా..?

## నిజాంపేట్ బిజెపి అధ్యక్షుడు ఆకుల సతీష్. ప్రజావాణిలో ఫిర్యాదు..

- ప్రగతినగర్ ఎర్రకుంట చెరువు ఆక్రమణపై బీజేపీ ఫిర్యాదుతో సర్వే పూర్తయినా..! చర్యలు శూన్యం..
- ఎక్కడో పట్టాభూమి అనుమతులతో..! సర్వే నెం. 233/13, 15 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం..
- నిజాంపేట్ సర్వే నెం.325/2 ప్రభుత్వ స్థలం 11.14 ఎకరాలు ప్రవేటు వ్యక్తులకు ధారాదత్తానికి సిద్ధం..
- మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో ప్రభుత్వ భూమి కబ్జా..! అక్రమంగా విల్లాల నిర్మాణం..
- నిజాంపేట్, మల్లంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై ప్రజావాణిలో ఫిర్యాదు..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో బీజేపీ నేతల ఫిర్యాదు..



నిజాంపేట్ పట్టాభూమి అనుమతులతో.. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం..

సంబంధం లేని పట్టాభూమి ఇంటి అనుమతులతో, ప్రభుత్వ భూముల్లో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు..! చెరువు కబ్జాపై బీజేపీ ఫిర్యాదుతో జాయింట్ సర్వే నిర్వహించి..! జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించిన తర్వాత కూడా, చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న సంబంధిత అధికారులు.. గేటెడ్ కమ్యూనిటీ పేరుతో విల్లాల వాసులను మోసంచేసి.. ఫోర్జరీ సంతకాలతో పంచాయతీ అనుమతుల సృష్టించి..! సుమారు ఎనిమిది ఎకరాల సర్కారు భూమిని అదనంగా కబ్జాచేసిన ఎన్ఆర్ఐ విజయలక్ష్మిపై మూడేళ్ళుగా చర్యల్లేవు..మల్లంపేట్ కత్వ చెరువులో ఖరీదైన విల్లాలు..! 2021లో విల్లాలు సీజింగ్..! 2022లో నిషేధిత జాబితాలో 208 అక్రమ విల్లాలు..! 2023లో ప్రభుత్వ భూమికి 17 హెచ్ఎండిప అనుమతులు..! మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్‌లో పార్కుస్థలాలను, అక్రమ రిజిస్ట్రేషన్‌లు..! ఇంత జరుగుతున్నా, బిల్డర్‌కు అమ్ముడు పోయిన.. రెవెన్యూ, హెచ్ఎండిప, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ చర్యలు తీసుకోకుండా తమాషా చూస్తున్నారు.. ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని పలు సమస్యలపై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో బీజేపీ ఫిర్యాదు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 8:

-2లో

## రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్‌పై.. స్థానికులు ఫిర్యాదు..



రెడీమిక్స్ ప్లాంట్‌పై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బహదూర్‌పల్లి వాసులు శ్రవణ్, కిరణ్

- దుండిగల్ తహశీల్దార్ మతీన్, మున్సిపల్ కమిషనర్‌కు కంప్లైంట్..
- బహదూర్‌పల్లి 15వ వార్డు కౌన్సిలర్ ప్రమేయంతో కుటుంబ సభ్యుల స్థలంలో ప్లాంట్ ఏర్పాటు..?
- జనవాసాలకు దూరంగా ఉండాలని, వాయు కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు..

-4 లో

## దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చూపాలి..

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్వో హరిప్రియతో కలిసి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు..

-5 లో



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..

# పరధ్యానం వీడి..! ప్రభుత్వ ఆస్తులు కాపాడండి..!

## పట్టాభూమి అనుమతులతో..! ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం..

తెలంగాణ ఏర్పాటు తర్వాత భూ కబ్జాదారులకు హద్దూ అదుపు లేకుండా పోతోంది..! భూ బకాసురులకు తోడుగా..! నేతల సిఫార్సులు, అధికారుల సహకారాలు మెండుగా లభిస్తున్నాయి.. రెవెన్యూ అధికారుల సౌజన్యంతో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాదారులకు సొంతం అవుతున్నాయి.. నిజాంపేట్ సర్వేనెంబర్ 283 పట్టాభూమిలో అనుమతులు పొందిన ఓ ప్ర బుద్ధుడు..! సర్వే నెం. 233/13,15 ప్రభుత్వ స్థలంలో యధేచ్ఛగా అపార్ట్‌మెంట్ నిర్మిస్తుంటే బాచుపల్లి రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు.. మరోచోట నిజాంపేట్ సర్వే నెంబర్ 325/2 నిజాంపేట్‌లో 11.14 ఎకరాల ప్రభుత్వ స్థలం..! ప్రవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నట్లు బీజేపీ అధ్యక్షుడు సతీష్ ఆరోపించారు.. సదరు ఆక్రమణ దారులు కోర్టులో కేసు గెలిచే విధంగా ప్రత్యక్ష పరోక్ష సహకారం చేస్తున్నారని విమర్శించారు.. కలెక్టర్ స్పందించి, తక్షణ చర్యలు చేపట్టి..! కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు..



ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణాలు..



మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో ప్రభుత్వ భూమికి హెచ్ఎండిఏ అనుమతులు..

- మొదటి పేజి తరువాయి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భూ కబ్జాలకు కేంద్రంగా తయారైంది.. ఫిర్యాదులు చేసినా అధికార యంత్రాంగం మొద్దు నిద్రను వీడ టంలేదు..! నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కుస్థలాల కబ్జాపై బీజేపీ నిజాంపేట్ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.. స్వయంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి అందజేశారు.. ప్రజల ఆస్తులను కాపాడమని అర్జీ పెట్టుకున్నారు.. సంబంధిత కబ్జాల పై ప్రజావాణి ఫిర్యాదు అనంతరం బీజేపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ..! నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఎర్ర కుంట చెరువులో ఆక్రమణలు, అక్రమ అనుమతులతో నిర్మాణంపై బిజెపి పలుమార్లు ఫిర్యాదు చేయగా..! రెవెన్యూ, ఇరిగేషన్ ఉమ్మడి సర్వే సర్వే పూర్తిచేసి, కలెక్టర్‌కు నివేదిక సమర్పించి నప్పటికీ ..! ఇప్పటివ రకు చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల సహకారం ఏమేరకు ఉందో చూస్తేనే తెలుస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు.. చెరువుల పరిరక్షణ పట్ల అధికారుల చిత్తశుద్ధి అర్థమవుతుందని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని సోమవారం మరోసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం నిజంగా దురదృష్టకరం.. పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటారా..? సత్వర పరిష్కారం అంటే, ఇదేనా కలెక్టర్ సార్..?

## మల్లంపేట్‌లో ప్రభుత్వ భూమి కబ్జాలో ఎన్ఆర్ఐ విజయలక్ష్మీ..

దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ సర్వే నెంబర్ 170/3, 170/4, 170/5 లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో ప్రభుత్వ భూమి సుమారు 4-7.5 ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్టు ప్రైవేటు సర్వేలో తాజాగా తేలింది.. అయితే 2021 నవంబర్‌లోనే అప్పటి కలెక్టర్ పూర్తి విచారణ అనంతరం..! 260 అక్రమ విల్లాలు పోర్జరీ పంచాయతీ అనుమతులుగా నిర్ధారించి చర్యలకు దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.. టౌన్‌ప్లానింగ్ అధికారులు రెండు దఫాలుగా(మొదటి దఫా 104, ఆతర్వాత మరికొన్ని) 235 విల్లాలు సీజ్ చేశారు.. పోర్జరీతో అనుమతులు సృష్టించిన బిల్డర్ విజయలక్ష్మిపై కేసులు నమోదయ్యాయి.. 2022లో 208 విల్లాలు నిషేధిత జాబితాలో పెడుతూ మౌలిక వసతులు, కల్పించకుండా, రిజిస్ట్రేషన్‌లు జరుగకుండా సంబంధిత శాఖలకు రిమైండర్‌లు, నోటీసులు అందజేశారు.. అయినప్పటికీ 2023లో సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూమికి హెచ్ఎండిఏ అనుమతులు ఇవ్వడంపై దుండిగల్ తహశీల్దార్ అనుమతుల రద్దుకు 2024 ఏప్రిల్ 15న హెచ్ఎండిఏకు లేఖ రాసినప్పటికీ..! చర్యలకు జాప్యంపై సోమవారం మరోసారి బీజేపీ ఫిర్యాదు చేశారు..

## మల్లంపేట్ కేవీఆర్ లేఅవుట్‌లో..! పార్కుస్థలాలు కబ్జా..!


దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ 26వ వార్డు కేవిఆర్ లేఅవుట్‌లో ఓ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి అధికారాన్ని దుర్వినియోగం పరిచి..! 10 పార్కు స్థలాలను కబ్జాచేసి..! డమ్మీ వ్యక్తితో 17 అక్రమ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడ్డారు.. లేఅవుట్ నిర్వహకుల పేరిట మరోవ్యక్తి చేత పోర్జరీ సంతకాలతో పార్కుస్థలాలు కబ్జాచేశారని, గతంలోనే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ..! తూ తూ మంత్రంగా సర్వేలు నిర్వహించి మున్సిపల్ అధికారులు.. బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్నారు.. మరో హాస్యాస్పద విషయం ఏమిటంటే..! “ది గ్రేట్ హెచ్ఎండిఏ” అధికారులు పార్కుస్థలాలకు అనుమతులు జారీచేయడం.. శరవేగంగా అపార్ట్‌మెంట్ నిర్మాణ పనులు కూడా ముగించారు.. హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఇవ్వలేదని సమాచారం.. పార్కు స్థలాలు రక్షించి, కబ్జాల వెనుక ఉన్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నిజాంపేట్ అధ్యక్షుడు ఆకుల సతీష్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రమోక్ అమలేశ్వరి, సెక్రటరీ అరుణ్ రావు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, ఓబీసీ మార్చా జిల్లా నాయకులు ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు..



కలెక్టర్ ఆదేశాలతో 2021లో.. మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ విల్లాల సీజ్.. ఫైల్ ఫొటో..

# ఎమ్మెల్సీ గెస్ట్‌హౌస్ స్థలం రిజిస్ట్రేషన్‌పై..! హైకోర్టు నోటీసులు..!

## రిజిస్ట్రేషన్‌లు చేసిన 10 సంవత్సరాలకు ఎన్ఓసి జారీపై హైకోర్టుకెళ్ళిన ఆకుల సతీష్ ..



(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)

HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD

MONDAY ,THE FIRST DAY OF JULY
TWO THOUSAND AND TWENTY FOUR

:PRESENT:

THE HONOURABLE SRI JUSTICE B.VIJAYSEN REDDY

WRIT PETITION NO: 16792 OF 2024

Between:

A. Satish, S/o Akula Lingaiah


Petitioner

AND

1. The State of Telangana, Rep. by its Principal Secretary of Revenue Department/ Secretariat, Hyderabad.
2. The Chief Commissioner of Land Administration Government of Telangana, Nampally Hyderabad.
3. The District Collector, Medchal Malkajgiri District.
4. The RDO, Malkajgiri Division, Medchal Kalkajgiri District.
5. The Tahsildar, Dundigal Mandal, Medchal Mplkajgiri District.
6. The Sub Register, Gandipet, Medchal Malkajgiri District.
7. Sunkari Anjaneyulu, S/o Late. A.S.N.Raju, Age 63 years, 0cc. Business, R/o. H. NO. 2-96/2 Mallampet Village Gandimaisamma, Dundigal Mandal, Medchal-Malkajgiri District- 502303.

Respondents

WHEREAS the Petitioner above named through his Advocate Sri T VENKAT RAJU GOUD presented this Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue a writ order or direction, particularly one in the nature of Writ of Mandamus by declaring the inaction of Respondents 1 to 6 for registering the assigned land without obtaining NOC and without following due procedure of law to the Respondent no 7 for the land in Sy.N0.166/23 to the extent of Ac.3.05.gts situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma mandal, Medchal-Malkajgiri District as the same is illegal, arbitrary, and unconstitutional Under Art 14,21 and 300-A of the constitution of India and against the natural law of justice and completely in violation of principles of natural justice, consequentially direct the official respondents to conduct the detail enquiry as per the procedure contemplated under the assigned laws and against the illegal encroachment of government land adjacent to Sy. No. 166/23 Respondent no 7.



AND WHEREAS the High Court upon perusing the petition and affidavit filed herein and upon hearing the arguments of Sri T VENKAT RAJU GOUD, Advocate for the Petitioner, directed issue of notice to the Respondents herein to show cause as to why this WRIT PETITION should not be admitted.

You viz:

1. Sunkari Anjaneyulu, S/o Late. A.S.N.Raju, Age 63 years, 0cc. Business, R/o. H. NO. 2-96/2 Mallampet Village Gandimaisamma, Dundigal Mandal, Medchal-Malkajgiri District- 502303.

Is/are directed to show cause on or before 22.07.2024 to which date the case stands posted as to why in the circumstances set out in the petition and the affidavit filed therewith (copy enclosed) this WRIT PETITION should not be admitted.

**The Court made the following: ORDER**

**Issue notice to respondent No.7.**

**Learned counsel for the petitioner is permitted to take out personal notice to respondent No.7 by Registered Post with Acknowledgment Due and file proof of service by next date of hearing.**

**Learned Assistant Government Pleader for Revenue shall get instructions by next date of hearing.**

**Post on 22.07.2024 in Motion List.**

SD/- T.TIRUMALA DEVI
ASSISTANT REGISTRAR

/TRUE COPY//

SECTION OFFICER

To,
1. Sunkari Anjaneyulu, S/o Late. A.S.N.Raju, Age 63 years, 0cc. Business, R/o. H. NO. 2-96/2 Mallampet Village Gandimaisamma, Dundigal Mandal, Medchal-Malkajgiri District- 502303.(by RPAD- along with a copy of petition and affidavit)
2. One CC to SRI T VENKAT RAJU GOUD, Advocate [OPUC]
3. Two CCs to GP FOR REVENUE, High Court at Hyderabad. [OUT]
4. One spare copy



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 8:** గెస్ట్‌హౌస్ అక్రమ నిర్మాణం, తప్పుడు రిజిస్ట్రేషన్‌పై పలువురికి హైకోర్టు నోటీసులు జారీ చేశారని నిజాంపేట్ బీజేపీ అధ్యక్షుడు ఆకులసతీష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.. దుండిగల్ మండలం, బౌరంపేట్ గ్రామంలో సర్వేనెంబర్ 166/23 ప్రభుత్వ భూమిని ఎక్స్ సర్వీస్‌మెన్‌కు కేటాయించిన స్థలాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తన తండ్రి పేరు మీద 3.04 ఎకరాలు కొనుగోలు చేసి..! జీవో నెంబర్ 307/2013 ప్రకారం, నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్ఓసి పొందకుండానే..! రిజిస్ట్రేషన్ చేసుకున్న 10 సంవత్సరాల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఎన్ఓసి పొందడం..! అనుమతులు లేకుండా గెస్ట్‌హౌస్ నిర్మాణం..! దాదాపు ఎకరం ప్రభుత్వ భూమిని అదనంగా ఆక్రమించినట్లు కలెక్టర్ ,ఎమ్మార్వో, కమిషనర్లకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంపై..! హైకోర్టులో నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ తరపున సీనియర్ న్యాయవాది వెంకటరాజు గౌడ్, జూనియర్ న్యాయవాది శ్రావణ్ రెడ్డి పూర్తి ఆధారాలతో రిట్ పిటిషన్ (WP:16792/2024) దాఖలు చేయగా..! 166/23 గెస్ట్ హౌస్ స్థలంపై రిట్ పిటిషన్ పరిశీలించిన హైకోర్టు జస్టిస్ విజయ్సేన్ రెడ్డి ధర్మాసనం ప్రతి వాదులకి మరియు అధికారులకి నోటీసులు జారీ చేయడం జరిగిందని సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో ప్రజా సంపద దోపిడిపై పోరాటం ఆపేది లేదని ఈ సందర్భంగా నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ పేర్కొన్నారు..

# మైసమ్మగూడాలో మాదక ద్రవ్యాలపై.. ఆకస్మిక తనిఖీలు..







**దుండిగల్, పెన్ పవర్, జూలై 8:** గంజాయి మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు..! సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు సోమవారం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గంజాయి, మాదక ద్రవ్యాలు విక్రయాల అనుమానితుల వద్ద ఏసీపీ రాములు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.. మేడ్చల్ మండలం పేట్ బషీరాబాద్ పరిధి మైసమ్మగూడలోని హాస్టళ్లు, టీ-స్టాళ్లు, కెఫేలు, సుమారు 15 కిల్లీ దుఖాణాలు, ధూమపానం చేసే ప్రాంతాలు, విద్యార్థులు గుమ్మిగూడే ప్రాంతాలతో పాటు అనుమానస్పదంగా ఉన్న పలు ప్రాంతాల్లో నార్కోటిక్ ప్రత్యేక జాగిలంతో తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో సీఐ విజయ వర్దన్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు..

# రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్‌పై.. స్థానికులు ఫిర్యాదు..

దుండిగల్ తహశీల్దార్ మతీన్, మున్సిపల్ కమిషనర్‌కు కంప్లైంట్..
హుదూర్‌పల్లి 15వ వార్డు కౌన్సిలర్ ప్రమేయంతో కుటుంబ సభ్యుల స్థలంలో ప్లాంట్ ఏర్పాటు..?
జనవాసాలకు దూరంగా ఉండాలని, వాయు కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు..



రెడీమిక్స్ ప్లాంట్‌పై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బహుదూర్‌పల్లి వాసులు శ్రవణ్, కిరణ్



మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న శ్రవణ్..





**దుండిగల్, పెన్ పవర్, జూలై 8:** దుండిగల్ మున్సిపా లిటీ పరిధిలోని బహదూర్ పల్లి సర్వే నెం.153 లో జనవాసాల సమీపంలో, నిబంధనలకు వ్యతిరేకంగా రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటుపై స్థానికులు ఫిర్యాదు చేశారు.. ప్లాంట్ ఏర్పాటు వ్యవహారంలో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన 15 వార్డ్ కౌన్సిలర్ భరత్ కుమార్ తమ కుటంబ సభ్యుల స్థలంలో రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పెట్టి ప్రజలను గాలి కాలుష్యంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.. స్థానికంగా ప్రైమార్క్ రెండవ వెంచర్ నిర్వాహకులకు చెందినదిగా బహుదూర్‌పల్లి వాసులు ఆరోపించారు.. రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్‌పై సోమవారం దుండిగల్ తహశీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్, మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణకు స్థానికులు ఫిర్యాదు చేశారు.. కౌన్సిలర్ భరత్ కుమార్ బాధ్యతా రహితంగా, ప్రజాలకు హానీ తలపెట్టే విధంగా రెడీ మిక్స్ కాపెర్ ప్లాంట్ పెట్టి ప్రజలకు గాలి కాలుష్యం తో మరియు దుము దూలితో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.. అట్టి స్థలంలో అక్రమంగా రెడీ మిక్స్ క్రాషిర్ ప్లాంట్ పెట్టారని ప్రశనించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు.. సంబంధిత అక్రమ రెడీ మిక్స్ కాషిర్ ప్లాంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోగలరని విజ్ఞప్తి చేశారు.. జిల్లా కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు చేస్తున్నట్లు తెలియజేశారు..

# మహిళల అభ్యున్నతికోసం సంక్షేమ పథకాలు: మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతులకు, ట్రాన్స్ జెండర్స్ కి స్వయం ఉపాధి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ట్రాన్స్ జెండర్ల కు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుం ద న్నారు. శిశు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.

# దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చూపాలి..

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..**

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్వో హరిప్రియతో కలిసి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు..**



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్వో హరిప్రియ..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 8:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.. సోమవారం ప్రజావాణి మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ దరఖాస్తులను స్వీకరించారు.. ప్రజావాణి కార్యక్రమంలో (124) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం క్రింద అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడానికి పూర్తి చేయాలన్నారు. రూరల్, గ్రామపంచాయతీలలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమం అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని త్వరలో అమలు చేస్తున్నామని తెలియజేశారు.
ఈ కార్యక్రమాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బొగత జలపాతానికి పర్యాటకుల తాకిడి..

**ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో బొగత జలపాతం**

**తెలంగాణ నలుమూలల నుండే కాకుండా ఛత్తీస్‌గఢ్, ఏపీ నుండి కూడా పర్యాటకుల క్యూ**

**జలపాతం అందాలను మొబైల్ ఫోన్లలో చిత్రీకరించి ఆనందాన్ని పొందుతున్న వైనం**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆహ్లాదకర వాతావరణంలో జలపాతం అందాలను మొబైల్ ఫోన్లలో చిత్రీకరిస్తూ.. ఎంజాయ్ చేస్తున్నారు. ఇక నిన్న ఆదివారం కావడంతో పర్యాటకుల తాకిడి భారీగానే కనిపించింది. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చిన పర్యాటకులు బొగత జలపాత ప్రాంగణంలో రోజంతా గడిపి విందులు, వినోదాలతో ఆనందం పొందుతున్నారు. బొగత జలపాతాన్ని సందర్శించిన పర్యాటకులు బహుత లోయలో జలకాలాడటం చేశారు. అయితే, బొగత జలపాతానికి పర్యాటకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతున్నప్పటికీ ఇక్కడ సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమేనని తెలుస్తోంది. ఇకనైనా ఉన్నతాధికారులు
స్పందించి ఈ పర్యాటక కేంద్రం వద్ద సకల సౌకర్యాలు కల్పించాలని సందర్శకులు కోరుతున్నారు. కాగా, బొగత జలపాతం అందాలను ఆస్వాదించేందుకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఛత్తీస్‌గఢ్, ఏపీ నుండి కూడా పర్యాటకులు క్యూకడుతుంటారనే విషయం తెలిసిందే.

## మీ ట్రోలింగ్‌కు హ్యాపీ.. జింబాబ్వేపై యువ భారత్ గెలుపు తర్వాత శశిథరూర్

**జింబాబ్వేపై తొలి మ్యాచ్‌లో ఓడినందుకు శశిథరూర్ ఘాటు వ్యాఖ్యలు**

**జింబాబ్వేలో బీసీసీఐ గర్వం అణగిపోయిందంటూ ఎక్స్**

**రెండో మ్యాచ్‌లో విజయం తర్వాత పొగడ్తలు, విరుచుకుపడిన బీజేపీ**



**హైదరాబాద్ పెన్ పవర్:**'మీ ట్రోలింగ్‌కు సంతోషంగా ఉంది'.. అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ఎక్స్‌లో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత జట్టు విజయం తర్వాత ఆయనీ పోస్ట్ చేశారు. భారత జట్టు విజయానికి అభినందనలు తెలుపుతూ.. 'ఈ రోజు జింబాబ్వే 100 పరుగుల తేడాతో చిత్తు చేసిన భారత జట్టుకు అభినందనలు. ముఖ్యంగా అభిషేక్ శర్మ టీ20లలో భారత్ తరపున అత్యంత వేగంగా సెంచరీ సాధించిన మూడో క్రికెటర్. నిన్న వారి పేలవ ప్రదర్శన నుంచి త్వరగా కోలుకున్నందుకు సంతోషంగా ఉంది' అని రాసుకొచ్చారు. అంతేకాదు, మంచి కారణానికి ట్రోల్ చేస్తున్నందుకు సంతోషంగా కూడా ఉంది అని పేర్కొన్నారు. జింబాబ్వేతో జరిగిన తొలి టీ20లో టీమిండియా ఓటమి తర్వాత బీసీసీఐని ఉద్దేశించి 'అహంభావి'గా అభివర్ణిస్తూ పోస్టు పెట్టారు. అంతేకాదు, విషయాలను తేలిగ్గా తీసుకుంటుందని విమర్శించారు.

ముంబైలో టీ20 ప్రపంచకప్ విజయోత్సవ సంబరాల ప్రతిధ్వనులు చెవుల్లో ఇంకా మార్మోగుతుండగానే హరారేలో ఈ రోజు జింబాబ్వే చేతిలో ఓడిపోయామని, బీసీసీఐ దీనిని తేలిగ్గా తీసుకున్నట్టు అర్థమైందని శశిథరూర్ విమర్శించారు. జూన్ 4, లేదంటే 6న జింబాబ్వేలో అహంకారం అణగిపోయిందని తిరువనంతపురం ఎంపీ ఆ పోస్టులో పేర్కొనడం వివాదాస్పదమైంది. రెండో వన్డేలో భారత జట్టు విజయం తర్వాత బీజేపీ స్పందిస్తూ భారత జట్టుకు కాంగ్రెస్, థరూర్ క్షమాపణ చెబుతారా? అని ప్రశ్నించింది.

# నిందితుడి విషయంలో మీకేం ఆసక్తి?... బెంగాల్ సర్కారును ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**సందేశ్ ఖాలీ కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆర్డర్**

**ఈ ఆర్డర్ పై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బెంగాల్ సర్కార్**

**సీబీఐ దర్యాప్తు నిలిపివేయాలని కోరుతూ పిటిషన్**



**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగాల్ లోని మమత సర్కారుకు దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి షాకిచ్చింది. ఓ నిందితుడిని కాపాడేందుకు సర్కారు ఎందుకు అంత తపన పడుతోందని నిలదీసింది. సందేశ్ ఖాలీలో లైంగిక వేధింపుల కేసుపై సంచలన వ్యాఖ్యలు చేసింది. సందేశ్ ఖాలీ గ్రామంలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, స్థానికుల భూములను ఆక్రమించుకున్నాడని టీఎంసీ లీడర్ షాజహాన్ షేక్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై పలువురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణల నేపథ్యంలో షాజహాన్ ను టఎంసీ సస్పెండ్ చేసింది. పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ, టీఎంసీకి షాజహాన్ కు ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, సందేశ్ ఖాలీ కేసులను కలకత్తా హైకోర్టు సీబీఐకి అప్పగించింది. లైంగిక వేధింపులు, భూకబ్జా, రేషన్ స్కామ్.. తదితర ఆరోపణలతో నమోదైన 42 కేసులను విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను టీఎంసీ సర్కారు సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. కలకత్తా హైకోర్టు ఆదేశాలను రద్దు చేయాలని, సీబీఐ విచారణను నిలిపివేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం పలు సంచలన వ్యాఖ్యలు చేసింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని కాపాడేందుకు బెంగాల్ ప్రభుత్వం కృషి చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యక్తి (షాజహాన్ షేక్) విషయంలో మీకు ఎందుకు అంత ఆసక్తి? అంటూ బెంగాల్ ప్రభుత్వ లాయర్ ను ప్రశ్నించింది. సందేశ్ ఖాలి కేసుల విచారణ నుంచి సీబీఐని తప్పించడం కుదరదని, కలకత్తా హైకోర్టు ఆర్డర్ సబబైందేనని స్పష్టం చేసింది. బెంగాల్ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు నుంచి 3 రోజుల పాటు భారీ వర్షాలు

**హైదరాబాద్ కు భారీ వర్ష సూచన**


**రాయలసీమలో 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం**

**ఈరోజు 11 రాష్ట్రాల్లో కురవనున్న భారీ వర్షాలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. పశ్చిమ, మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఏపీలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రాయలసీమతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణ విషయానికి వస్తే ఈరోజు హైదరాబాద్, రంగారెడ్డి, భువనగిరి, మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, వికారాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కుమురం భీమ్, నిర్మల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు దేశ వ్యాప్తంగా 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ 11 రాష్ట్రాల జాబితాలో ఏపీ, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, కేరళ, తమిళనాడు, గోవా ఉన్నాయి. ఉత్తరాఖండ్ లో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా కేదార్ నాథ్, బద్రీనాథ్ రహదారులు కూడా మూతపడ్డాయి.

## తిరుమలలో దళారుల భరతం పడుతున్న ప్రభుత్వం.. 208 మంది అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన టీడీపీ ప్రభుత్వం దళారులను ఏరిపారేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అక్రమాలు, అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి చర్యలకు సిద్ధమవుతోంది. టీటీడీ గదుల విషయంలో అక్రమాలకు పాల్పడిన దళారుల భరతం పట్టేందుకు సిద్ధమైంది. 2019 నుంచి ఇప్పటి వరకు దళారుల అక్రమాలపై 279 కేసులు నమోదయ్యాయి. అలాగే, నకిలీ ఆధార్‌తో గదులు, సేవా టికెట్లు పొందిన 589 మందిని గుర్తించి వీరిలో 208 మందిని అరెస్ట్ చేశారు. మిగతా 381 మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు. గదుల బుకింగ్ సమయంలో నిందితులు సమర్పించిన నకిలీ ఆధార్ కార్డుల ఆధారంగా వారిని పట్టుకునే పనిలో పడ్డారు.

# మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైయస్ అర్

## వైయస్ సంక్షేమ పథకాలు 100 ఏండ్లు గుర్తింపు

## బడుగు బలహీనవర్గాల పెన్నిధి వైయస్ఆర్

## ఎన్నారై తిరుమలరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైయస్ అర్ అని వైయస్ సంక్షేమ పథకాలు ప్రజల్లో వందేళ్లు గుర్తింపు ఉంటాయని బడుగు బలహీన వర్గాల పెన్నిధి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎన్నారై తిరుమలరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు శుభోదయ యువజన సంఘం అధ్యక్షులు గాదె జయభరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆనాడు వృద్ధులు వికలాంగులు వితంతువులు వారి సొంత పింఛన్ డబ్బులతో వైయస్ మీద అభిమానంతో గ్రామంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ విగ్రహం ముందర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఎన్నారై తిరుమలరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఒక మనిషి 100 ఏళ్ళు గుర్తుంచుకోవడానికి ఆ మనిషి 100 ఏళ్ళు బ్రతకాల్సిన పనిలేదని అతను సాధించిన విజయాలే అతను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అతన్ని వందేళ్లు బ్రతికిస్తాయని ఆ మాటకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిదర్శనమని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఎన్నెన్నో సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచేలా పేదలకు అందించారని వాటిలో 108 సర్వీస్ పేద పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ రైతు రుణమాఫీ ఉద్యోగాల కల్పన పింఛన్లు ఉచిత కరెంటు పేద పిల్లలకు గుండె ఆపరేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో సంక్షేమ పథకాలు అందించిన మహానేత వైఎస్ ఇప్పుడు సజీవంగా మన మధ్యలో లేకపోయినా ఆయన చేసిన పనులు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అలాంటి మహానేత జయంతి మఠంపల్లి లో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని ప్రపంచ దేశాలలో వైయస్ అభిమానులు ఎందరో ఉన్నారని నేను ఇతర దేశంలో స్థిరపడ్డ జన్మనిచ్చిన నా ఊరిలో నా ఆత్మీయుల మధ్య నా ఇంటి ముందర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి, కొత్త పల్లి కృపానందం, కర్నె వెంకన్న, గోపు బాల్ రెడ్డి, తిరుమలరెడ్డి బాల్ రెడ్డి, ఆదూరి మధుసూదన్ రెడ్డి, దగ్గుపాటి మహేష్, కందుల అశోక్, క్రాంతి కుమార్, ఆదూరి మర్రెడ్డి, నందిపాటి రవి, తాటికొండ పాపి రెడ్డి, కొండేటి శ్రీ నివాస్ రెడ్డి, గాలి బాల్ రెడ్డి, బోయపాటి అంతోని రెడ్డి, బోయపాటి ఆనంద్ రెడ్డి, ఆదూరి చిన్నపు రెడ్డి, కొమ్మ రెడ్డి రాజారెడ్డి, గోపి,ఏరువ సుందర రెడ్డి, తుమ్మ జోసెఫ్ రెడ్డి, గాదె విక్టర్ రెడ్డి, మరియు గ్రామ మహిళలు , వృద్ధులు పాల్గొన్నారు







# ఘనంగా దివంగత నేత వైఎస్ జన్మదిన వేడుకలు

## సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ అర్

## పిఎసిఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో మహానేత మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేకును కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ నిజాం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పసుపులేటి జానయ్య మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మాతంగి జోజి మాజీ ఎంపీటీసీ మేడి సామెల్ మండల మైనార్టీ అధ్యక్షులు ముత్యాలంపాటి నాగుల్ మీరా సార్ మండల మైనార్టీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ గ్రామ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జాన్ బాబా 12వ వార్డు నెంబరు పల్లెగుంత దస్తగిరి.8 వ వార్డ్ నంబరు పసుపులేటి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచు వెంకటసుబ్బయ్య , ఆరే సైదులు , వెన్న చిన్న బద్రారెడ్డి,రెడబోతుల శ్రీనివాస్ రెడ్డి,తోట వెంకటనారాయణ, మైకల్ రమేష్, ఖాజావలి, ఉదయగిరి కళ్యాణ్, అమరవరపు ప్రవీణ్ కుమార్,దొప్ప నరసింహారావు,మాకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 10న మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**హైదరాబాద్ పెన్ పవర్:** బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది ఇప్పటివరకు వారి పాలనలో చేసిందేమీ లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ గత 10. సంవత్సరాలుగా సాగించిన ప్రైవేటీకరణ విధానాలను ఏగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది బొగ్గు బ్లాకులు వేలానికి పూలుకొనది ఈపీఎఫ్ సహకాలంలో చెల్లించని యజమానులకు విధించే జరిమానా భారీగా తగ్గించి ది కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబెట్టినందుకు నిర్వర్చంగా ఉంది కేంద్ర బిజెపి విధానాలను నివారించి కార్మికుల హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు అఖిల భారత కమిటీ నిర్ణయించింది దేశవ్యాప్తంగా జులై 10న జిల్లా మండల కేంద్రాల్లో కార్మికుల కోర్కెల దినం పాటించాలని పిలుపునిచ్చింది ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జులై 10 నా మండల కేంద్రంలో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ సిఐటియు మండల కార్యదర్శి మైసయ్య శీను జోష్ అంజయ్య నరసింహ తిరుపతయ్య వెన్నయ వీరస్వామి వెంకన్న మాణిక్ రావు దాట్ల వీర బ్రహ్మచారి. తదితరులు పాల్గొన్నారు.

# కివి తింటే లక్ష లాభాలు.. భలే నిద్ర.. మస్తు ఆరోగ్యం..

**హైదరాబాద్ పెన్ పవర్:**కివీ.. ఇది విదేశీ పండైనా, ఇప్పుడు లోకల్‌లోనూ చాలా ఫేమస్ అయిపోయింది. కివీని చాలా మంది ఇష్టంగా తింటూ ఉంటారు. దీన్ని చైనీస్ గూస్‌బెర్రీ అని కూడా పిలుస్తారు. మన దేశంలో ఫుజీరకం కివి దొరుకుతుంది. ఈ పండులో ఆరోగ్యపరంగా లక్ష లాభాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. కివి పండును తింటే ఎలాంటి ఉపయోగాలున్నాయో తెలుసుకుందాం. .

ప్రజలు తమ డైట్ లో కచ్చితంగా పండ్లను చేర్చుకోవాలని వైద్యనిపుణులు చెబుతుంటారు. పండ్లను తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చెబుతారు. నిజానికి, పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే కొన్ని రకాల పండ్లను పోషకాల నిధిగా చెబుతారు. ఈ పండ్లలో ఒకటి కివి. ఇది రుచిలో తియ్యగా, పుల్లగా ఉంటుంది. అందుకే చాలామంది దీన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అయితే తియ్యగా, పుల్లగా ఉంటే ఈ కివీ అనేక తీవ్రమైన వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రచురించిన ఒక పరిశోధన ప్రకారం, కివీలో విటమిన్లు A, E, C, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో మంచి మొత్తంలో విటమిన్ బి6 కూడా ఉంటుంది. ఒక కప్పు కివీ ముక్కలలో.. మనకు రోజుమొత్తం సరిపడా విటమిన్ సీ లభిస్తుంది. ఇది శరీరంలో కణజాలాల పెరుగుదలకు, మరమ్మత్తుకు చాలా అవసరం. కివీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. ఈ అద్భుతమైన పండును మీ ఆహారంలో చేర్చుకుంటే.. చాలా ప్రయోజనాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**కివిని ఏ సమయంలో తినాలి**

కివి తినడానికి సరైన సమయం ఉదయం. కివిలో



పుష్కలంగా పోషకాలు ఉన్నాయి. కివి ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధంగా పనిచేస్తాయి. పుల్లటి పండ్లను ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ సమస్యలు వస్తాయి కాబట్టి ఖాళీ కడుపుతో తినకుండా కాస్త బ్రేక్ ఫాస్ట్ చేసిన తర్వాత తినడం మంచిది.

**కివితో కలిగే ప్రయోజనాలు..**

1.రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు రోజుకు ఒక కివీని తినాలంటున్నారు నిపుణులు. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. కివిలో పుష్కలంగా విటమిన్ సి ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన, మృదువుగా ఉండే చర్మానికి కీలకమైన పోషకం. %ఖూణూ% డేటా ప్రకారం, ఒక 100-గ్రాముల కివి రోజువారీ విటమిన్ సి అవసరంలో 154% వరకు అందిస్తుంది. కివిలో వృద్ధాప్యం, ముడతలను నిరోధించే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. కివీని పచ్చిగా తినవచ్చు లేదంటే చర్మానికి పేస్ట్ గా చేసి అప్లై చేసుకోవచ్చు. చర్మాన్ని రక్షించే యాంటీ ఆక్సిడెంట్స్ కివీలో పండులో ఉన్నాయి. సూర్యరశ్మి, వాయు కాలుష్యం, పొగ వల్ల చర్మం పాడవకుండా ఉండేందుకు కివీ దోహదపడుతుంది.

2. కివీ పండులో అద్భుతమైన పొటాషియం కంటెంట్ కారణంగా రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది స్ట్రోక్ .. టైప్-2 మధుమేహం వంటి ఇతర వ్యాధులపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది.

3. జీర్ణక్రియకు కివీ చాలా మంచిది. ప్రతి 100 గ్రాముల కివీ 3 గ్రాముల వరకు ఫైబర్ ఉంటుంది. %ఖూణూ% డేటా ప్రకారం రోజువారీ ఫైబర్ తీసుకోవడంలో 12% వరకు కివీని తీసుకోవటం ద్వారా పొందవచ్చు. డైటరీ ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండటానికి సహాయపడుతుంది. సాఫీగా.... ఆరోగ్యకరమైన జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివిలో ప్రోటీన్-కరిగిపోయే ఎంజైమ్ ఉంది, ఇది తిన్నఆహారాన్ని చాలా వేగంగా అమైనో ఆమ్లాలుగా విభజించడంలో సహాయపడుతుంది. మలబద్దకాన్ని నివారిస్తుంది.

4. కివీ పండు నిద్రలేమిని పోగొడుతుంది. నిద్రపోవడానికి సహాయపడుతుంది. కివి పండులో సెరోటోనిన్ వంటి సమ్మేళనాలు ఉన్నందున రాత్రి నిద్రపోవడానికి సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కివీ వినియోగం నిద్ర భంగం నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది.

5. కేన్సర్ కు కారణమయ్యే జన్యుపరమైన కారకాలను నివారిస్తుంది. కేన్సర్ రావటానికి కారణమయ్యే కారకాలతో పోరాడుతుంది.

6. కివీ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ ను అదుపులో ఉండే లా చేస్తాయి. కంటి సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. చూపు మెరుగుపరుస్తుంది.రోజువారి డైట్ లో కివీని చేర్చుకుంటే చూపు మందగించే సమస్య నుంచి బయటపడతారు.

7. కివీ పండు గుజ్జును ఫేస్ మాస్క్ గా ఉపయోగించవచ్చు. కేశ సంరక్షణకు గుజ్జును షాంపులా వాడుకోవచ్చు. జుట్టు రాలటాన్ని అరికడుతుంది.

8. శరీరంలో ఉండే అనవసరపు టాక్సిన్లని అరికట్టేందుకు కివి పండు దోహదపడుతుంది

9. మలబద్ధకం నుండి ఉపశమనం.. మలబద్ధకం, అజీర్ణం, కడుపు నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నట్లయితే ప్రతిరోజు కివీని తినడం మర్చిపోవద్దు. రోజుకు 2నుంచి 3 కివీస్ తింటే మలబద్ధకం సమస్య నుండి బయటపడవచ్చని చెబుతున్నారు నిపుణులు.


10. కివిలో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఇ, పాలీఫెనాల్స్ పుష్కలంగా లభిస్తాయి. అలాగే కివిలో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండు అమృతం లాంటిది. అంతే కాదు అనేక వ్యాధులను నివారించడంలో ఈ పండు సంజీవనిలా పనిచేస్తుంది.

# నిద్ర పోయే ముందు వీటిని తినొద్దు.. తాగొద్దు..

**హైదరాబాద్ పెన్ పవర్:**సరైన నిద్ర.. మంచి నిద్ర ఆరోగ్యాన్ని ఎంతో కాపాడుతుంది. ఎన్నో రోగాలను దూరం చేస్తుంది. నిద్ర సరిగా లేకపోయినా.. ఆ తర్వాత రోజు అంతా చిరాకు.. చికాకు తప్పదు. మంచి నిద్ర కావాలంటే.. మంచిగా నిద్ర పోవాలంటే మంచి ఆహారం కూడా తీసుకోవాలి.. మరి నిద్రపోయే ముందు ఈ ఆహారాన్ని, ఈ లిక్విడ్ ఐటమ్స్ తీసుకోవద్దు అంటున్నారు డాక్టర్లు. అవేంటో తెలుసుకుందామా..

నిద్రపోయే ముందు అంటే రాత్రి 9 గంటల తర్వాత స్పైసీ ఫుడ్ అస్సలు





తినొద్దు. అధిక మసాలాలు ఉన్న ఫ్రైడ్ రైస్, స్పైసీ చికెన్, మటన్ లాంటివి తినకూడదు.

అధికంగా ఉండే చీజ్.. వెన్న పదార్థాలు తీసుకోకూడదు.

చాక్లెట్స్.. చాక్లెట్ ఫేవర్ ఉంటే ఆహార పదార్థాలు, ఐటమ్స్ తినకూడదు.

నిద్రపోయే ముందు వేడి వేడి కాఫీ తాగొద్దు.

నిద్రకు ముందు మద్యం తాగకూడదు అంట.. చాలా చాలా లైట్ గా తీసుకోవాలంట. అధిక మోతాదులో ఆల్కాహాల్ తీసుకుంటే సరైన నిద్ర ఉండదు అంట.

అధిక కొవ్వు ఉండే పదార్థాలను సైతం రాత్రిపూట నిద్రకు ముందు తినటం మంచిది కాదు.. ( ఎగ్గ్రాపుల్.. వెన్న శాతం ఎక్కువగా ఉండే పాలు, నూనెలో బాగా వేయించిన ఫ్రైలు, బిస్కెట్స్, కేకులు, డ్రై ఫ్రూట్స్ వంటి అధిక కొవ్వు ఉండే వాటికి దూరంగా ఉండాలి)